
# రోమేన్స్యులరాయడు.

వి. వి. జోగారావుగారు.



మాకిష్టిగా డదోకలాటిమనిషి. Other sex ని గాని చూశాడంటే వాడోక Cinema actor ఐపోతాడు. ఒకనాడు మా College లో చదువు చున్న Ophelia అను Girl చూస్తూంటే అమాంతంగా College మొండిగోడ అదోకలాగ Jump చేశాడు అది మొదలువానికి రోమేన్సుల రాయడని Title యిచ్చేశారు.

ఒకనాడు College విడిచిపెట్టక నేను cycle యెక్కుతూంటే "అదేమిటిరా కొండోడిలాగ యెక్కుతావ"ని cycle మీద కెగురబోయి దబ్బని

పడ్డాడు. అందరు నవ్వేరు. కాళ్లు చెక్కుకుపోయాయి. మేము వాని నాదగ్గర Hospital కు తీసుకొనిపోయి, గాయములు dress చేయించాము. ఒక 15 రోజులు వాటిబాధ పడ్డాడు. ఇదంతా దేనికంటే పద్మ అప్పుడే మెట్లుదిగి వస్తూన్నది.

మరొకనాడు bus లో వెళ్తూన్నప్పుడు ఒకాయన "జరగవయ్యా" అన్నాట్ట. మొదట వినిపించుకున్నాడుకాడట కాని మళ్లీ అతడు press చేశాడని కొట్టడానికి వచ్చాడట, "ఏం, నువ్వేడబ్బిచ్చి తివా నే నివ్వ లేదూ అలాకుర్చో" అంటూ, ఒకామెతో మాట్లాడుతూన్నప్పుడు disturb చేశాడు కదా అని.

మాకిట్టిగాడింటి ఎదురుగుండా వొకడాక్టరున్నాడు. అతనిపేరు రాజారావునాయుడు. ఆతని కొక కుమార్తె కలదు. పద్మ యిప్పుడు నిండు యౌవ్వనంలో వుంది. దానికితోడు మంచిచక్కనిది. ఆమె బర్మాశిఖ వైచుకొని; పువ్వులు చుట్టు పెట్టుకుంటుంది. ఆమె గులాబీరేకులవంటి మృదువైన ఎఱుపైన చెక్కిళ్లు, బర్మా సెండిల్సు, wrist watch' లో లకులు, స్పెక్ట్సు, అందాన్ని ద్విగుణీకృతము చేస్తున్నాయి. ఇవన్ని మన gaslight widows కి చోద్యంగా వున్నప్పటికి చూడండి మనలోమాట పువ్వచుట్టూ తేనెటీగలుంటాయూ లేదా? ఏం చెప్పకేం? వుంటాయి. అలాగే మన పద్మచుట్టూ చేరుతుంది college students అను భ్రమరతతి. College లో ఆమె వొక Time piece మల్లె ఉంటుంది. Time చూడడానికి యెంతాత్రుత పడతారో అంతాత్రుతపడతారు మనపద్మ face అనే dial ని చూడడానికిఆబాలగోపాలం collegeలో.

ఆటిసిటిలో మన రాయడు మాట చెప్పనక్కర లేదనుకుంటా. మేడమీదగదిలో కూర్చొని డబాయించేస్తూంటాడు Gallon మీద Gallon పద్మసందర్శనామృతాన్ని. చదువుమాటోట్టిది. ఎందుకుచెప్పండి. ఇలాంటి duffers కి. పుస్తకము నామమాత్రానికి పట్టుకొని, ఆమె ముఖము వైపే చూచుచుండును. ఆమె ఖర్మముకాలి యెప్పుడైన యిటు చూచిన రబ్బరు bladder కు మల్లె పొంగిపోవును.

ఒకనాడు మనరాయడు షికారుపోవుటకు వీధిద్వారముదగ్గరకు వచ్చునప్పటికి పద్మయు వీధి మెట్లపై నుండెను. గాలికి ఆమె చేతిరుమాలుకొట్టుకొనిపోయెను. అదిజూచి మనరాయడు రొమేన్సు చూపనెంచియో లేక మెట్లుదిగుట ఆలస్యమగునని యో వాటిపైనుంచి గెంతి, పరుగెత్తబోయి ఒక రాయి తగిలి హనుమాన్ బస్కీ వొకటితీసి, ఆ, ఆ, కాదు కాదు భూమి గట్టిపరచి, మళ్ళీ యిప్పుడు hero కాదండీ గబుక్కునలేచి, care చేయక, ధీమాగా నడచి, పద్మకిచ్చిశాడు. ఆమె I hope you will excuse for the trouble. Please come I will dress your wounds అని కట్టుకట్టి వాళ్ళ dispensery లో పంపివేసెను. దానికి పొంగిపోయి యింటికిపోయెను.

వీడిదినచర్య ఏమిటంటే వేకువనే లేవడం. Temple street గుండా (మరి దారిలేనట్టుగ) పోవడం Ophelia యింటిచుట్టు మూడుమార్లు ప్రదక్షిణంచేసి వాళ్లాడుతూన్న badminton ball పైకిరావడంతోటే picker మల్లె Compound ఇవతలనుంచే విసరడం వాళ్ళు రెండుమూడురోజులుచూసి వీడేవిసురుతున్నాడని ప్రతిరోజు నవ్వడం. తరువాత యిల్లుచేరుకొని భోజనంచేస్తూ, day dreams కొట్టి college చేరుకోవడం. అక్కడతన adventures discriptive గా యేకరవుపెట్టడం. సాయంకాలం Morning programme repeat చేయడం.

ఒకనాడు గ్రంథాలయంలో కూచున్నాం. వీడూవొచ్చాడు 'నెరజాణ' తీశాడు అందులో వొక వ్యాసం చూపించాడు. అదిచదివాడు దీనిమీదవొక విమర్శన వ్రాస్తానన్నాడు. విమర్శనలంటె వీడి ఉద్దేశం యేమిటో. విమర్శనకుతగిన లోపాలుండొద్దూ ఆవ్యాసంలో, అట్లా ఏంలేదే, లేకపోతేనేం మనకు తెలిసినవాడు వ్రాశాడట అంచేత వీడు విమర్శిస్తాట్ట మళ్ళీ ఆవిమర్శన direct గా ఉండదట. ఏ "చిలుకపిట్టకథనో" లేక "ఏఅంటిపంటుకథనో" లేకపోతే "విరిగిపోయినదంతం" అనో పేరుపెట్టి వ్రాస్తాట్ట. వీడిలాగే editors కూడ fools అనుకున్నాడుకాబోలుడబ్బారాయుడు. ఇలాటివొప్పదంటువ్యాసాలు ప్రకటిస్తే అపఖ్యాతని తెలియదు editors కి. ఈ మాట నా friends లో ఒకడు అంటే వాణ్ణి కొట్టడానికొచ్చాడు. పద్మ ఈగందరగోళం చూస్తున్నది. వాడు, నా friend ని, "Fool నా మాటల్లో జోక్యం కలుగజేసుకోకని" కొట్టబోయాడు కాని నా friend వీణ్ణి పరువుకు భంగంకలుగజేశాడని వాయించేస్తున్నాడు. మేము ఇహ బాగుండదని విడిపించాం. మనవాడికి ఒళ్ళు నొప్పిపెట్టిందని బాధలేదుకాని పద్మయెదుట అవమానింపబడ్డాను కదాఅను కోపంతో, అక్కరకురానిరోషంతో సైకిలేసుకుపోయాడు. ఇదివిని ఎవరైన mock చేస్తే తన్నడానికి వొచ్చేవాడు. మీరనకండేం,తన్నగలడు. మీరు వాడికన్న బలవంతులుగాని, ఎందుకైనామంచిదిచెప్పేను. కాస్తవింటారుకాదూ ? ఏం? వింటారూ? సరే ఇక goodbye.

# నారదుడు, సూర్యుడుకాళీ

వి. ప్రభాకరరావుగారు.

స్వర్గలోకం, నక్షత్రమండలం, అంటెయేమిటో అనుకోకండి. అవికూడ మన భూలోక ఆఫీసులాంటివే. వానిలో యీమధ్య అడపాతడపా కాళీవస్తునే యున్నాయి. కాని అవిమనదాకా రావడంలేదు. వాళ్ళల్లోవాళ్ళే సర్దుకోవడం మొదలుపెట్టారు- ఇప్పుడు ఆపప్పుడకడంలేదు- తప్పకుండా కొంతమందిని మానవలోకంలోంచి తీసుకోమని దేవుడుగారు జి. ఓ పంపించారు. ఇదేసంగతి దినవారపత్రికల్లో ప్రకటించమని వుత్తరవుచేశారు. ప్రస్తుతములోవున్న దినవారపత్రికలు యిది ప్రకటించడంలేదు. ఎందుచేతనంటె అక్కడనామములకు యిక్కడవాటికి చాలతేడాకనుపిస్తోంది. పోనీ రెవొవోలోహాంముక్కలేకదాయని ముందు అడ్వాన్సు పంపమంటె ప్రాంశరీనోట్లు వ్రాసి డబ్బు తరువాత యిస్తామన్నారు. దేవుడుగారి ఖజానాలో డబ్బులేనట్టు తోస్తుంది. అదిఅంతా దొంగముండాకొడుకు కుబేరుడు బొక్కసంలోవేసి నిలవచేశాడు. ఇమ్మంటే యివ్వడంలేదు. సీతల్లికడుపుమాడ- ఎండలు జాస్తిగావున్నాయి- కొంపలు తగులడిపోతున్నాయి కొంచెం సాయంచెయ్యరాబాబుఅంటె "అబ్బేడబ్బెక్కడుందండీ మనదగ్గర" అంటాడు. పోనీ పెద్దబాంకే నాపెట్టు నీదగ్గర అప్పుచ్చుకుంటాంఅంటె మాకు బేంకి ఆనమాయత లేదుబాబు, పెడితే దివాలాతియ్యవలసిందే అంటాడు. అక్కడపరిస్థితులు యిలావున్నాయి, ప్రకటనకి డబ్బులేనిస్థితి పట్టింది దేవుడుగారికి. ఈయన అభిప్రాయం యేమిటంటే ప్రకటనకి డబ్బు అక్కరలేకుండా యేదో వెఱ్ఱిమొఱ్ఱికథ వ్రాశో లేకపోతే ఎవడినైనా ఒకవిలేఖుని పట్టుకొని వానిచేత పత్రికకు పంపించమన్నట్టు తోస్తుంది. ఇలాంటి దేవుడుగారు జీతాలు రెగ్యులరుగా యిస్తాడ?

181